https://teluguislam.net



# 7– 'వహాబీ' అనే బిరుదు ఎందుకు వచ్చింది?

అధర్మ రీతిలో సమాధులను పటిష్టవంతం చేసి, ఆరాధించే మార్గభ్రష్టులకు సమాధులను నేలమట్టం చేయడం జీర్ణం కాలేదు. మరియు పటిష్టవం తంగా ఉన్న సమాధులను, వాటిపై ఉన్న గోపురాలను నేలమట్టం చేయడం వంటి కార్యాలను వారు అగౌరవ పరుస్తున్నట్లుగా భావించారు. మరియు ఔలియాల 'మహిమల'ను తిరస్కరించేవారని భావించారు. మరియు పుణ్యాత్ములను కించపరిచిన్నట్లుగా అనుకునేవారు. ఎవరైతే నాలుగు వర్గాలను, వారి విధేయతను గుడ్డిగా అనుసరించడమే ధర్మంగా భావించే వారో, వారు కూడా ఇమాములను ధిక్కరించి అగౌరవ పరిచినట్లుగా భావించారు. మరియు షియా వర్గీయులు మహా శత్రువులుగా మారిపో యారు. ఎందుకంటే? వారే అతి ఎక్కువగా సమాధులను నిర్మించి ఆరాధించేవారు. మరియు వారి అడుగుజాడల్లో నడుచుకునే కొంతమంది సూఫీలు మరియు వారి వర్గీయులు ఔలియాల పేరున సమాధులను గౌరవిస్తూ, వారి పట్ల ప్రేమాభిమానంతో అనేక షిర్క్, బిద్అత్ కార్యా కలాపాలు నిర్వహించుకునేవారు. కనుక **'షేఖ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి)' గారికి విరుద్ధంగా 'కుఫ్ర్' ఫత్వాలు జారి చేసారు. సమాధుల వద్ద కూర్చుని సొమ్మును కూడ బెట్టుకునేవారు ఆ ఫత్వాలను ప్రపంచమంతా ప్రచారం చేసారు. ఇలా వివిధ కారణాల వలన అనేక మంది ప్రజలు భయంకరమైన వ్యతిరేకతను ఆయన పట్ల కనబరిచారు. మరియు చుట్టు ప్రక్కల దేశాలలో ఉన్న మార్గభ్రష్టులు కూడా లేనిపోని పుకార్లు

https://teluguislam.net



లేవనెత్తారు. చివరికి ఆయన **'అహ్'లుస్సున్నత్ వల్ జమాఅత్'**కు వ్యతిరేకులు అని తప్పుడు ప్రచారం చేసారు.

దేవ్‌బందీయులకు చెందిన ఒక గురువు **మౌలానా హుసైన్ అహ్మద్ మదనీ** (రహ్మతుల్లాహి అలైహి) గారు మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ్మతుల్లాహి అలైహి) గారిపై మొదట్లో తప్పుడు కథనాలు కల్పించి, ఒక అధర్మ వ్యక్తిగా భావించారు, ఆయనకు వ్యతిరేకంగా **(అష్షిహాబ్ అస్సాఖిబ్)** పేరుతో ఒక పుస్తకాన్ని కూడా రచించారు. తరువాత అదే వ్యక్తి 1955వ సంవత్సరంలో **''జమీయతుల్ ఉలమాయే హింద్''** తరఫున ఆధిపత్యం వహిస్తూ **'సవూద్ బిన్ అబ్దుల్ అజీజ్** (రహ్మతుల్లాహి అలైహి)' గారు భారత దేశానికి వచ్చినప్పుడు **'మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్** (రహ్మతుల్లాహి అలైహి)' గారి గురించి మరియు ఆయన చేపట్టిన ధర్మ సంస్కార విధానాలు ఎంతో అద్భుతమైనవని ప్రశంశలు కురిపించి, మొమెంటో సమర్పించారు.

**''మౌలానా రషీద్ అహ్మద్ గంగోహి''** గారితో ''మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్'' గారి గురించి ప్రశ్నించినపుడు ఇలా సమాధానమిచ్చారు: **''మౌలానా ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్'' గారిని అనుసరించేవారు వహాబీలు. మరియు వారి విశ్వాసాలు ధర్మ పరంగా ఉత్తమమైనవి.''**

**మరియు మౌలానా మన్‌జూర్ నౌమానీ** (రహ్మతుల్లాహి అలైహి) గారు అరబీ, ఉర్దూ భాషలలో ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ్మతుల్లాహి అలైహి) గారితో దేవ్‌బందీయులకు మరియు వారికి ఉన్న ధార్మిక సంబంధం మరియు ఆత్మీయత సంబంధం గురించి రచనలు చేసారు. (తబ్లీగ్ జమాఅత్ ఔర్ ఉస్‌కా నిసాబ్ ఉర్దు పేజి: 36-37. ముద్రణ- దారుల్ కితాబ్ న్యూ ఢిల్లి).

https://teluguislam.net



మరియు **మౌలానా అబుల్ హసన్ అలీ నద్వీ**(రహ్మతుల్లాహి అలైహి) గారు **''సీరతు అబ్దుల్ వహాబ్''** పేరుతో ఒక పుస్తకాన్ని రచించారు. మరియు ఆ పుస్తకాన్ని **''దారుల్ ఉలూమ్ నద్వతుల్ ఉలామా'** సిలేబస్ పుస్తకాలలో ఒక ముఖ్య పుస్తకంగా ఉంది.

తబ్లీగ్ జమాఅత్‌కు చెందిన మహా గురువు చనిపోయిన తరువాత మౌలానా మన్‌జూర్ నౌమానీ(రహ్మతుల్లాహి అలైహి) గారు హజ్రత్ మౌలానా జక్రియా (రహ్మతుల్లాహి అలైహి) గారికి ''మర్కజ్ నిజాముద్దీన్''లో బస చేయవలసిందిగా కోరారు. **మేము కఠినమైన వహాబీలు మనకు ''హజ్రత్ జీ''గారి సమాధి వలన ఎలాంటి ఆకర్షణ లేదు'' అని చెప్పగా, హజ్రత్ జక్రియా (రహ్మతుల్లాహి అలైహి) గారు: ''నేను మీ కంటే పెద్ద వహాబీనే, ఆయన సమాధి ఇక్కడ ఉన్నందునా, మనం ఇక్కడికి రావలసిన అక్కర లేదు''** అని అన్నారు. (తబ్లీగ్ జమాఅత్ ఔర్ ఉస్‌కా నిసాబ్ ఉర్దు పేజి:34-35. ముద్రణ - దారుల్ కితాబ్ న్యూ ఢిల్లీ).

కనుక ఒక హనఫీ దేవ్‌బందీ గురువు: **''మౌలానా ఖలీల్ అహ్మద్ సహరన్ పూరి''** గారు **''వహాబీ''** అనే పేరు సమాజంలో విస్తరించిన విషయాన్ని ఇలా తెలియజేసారు: **నిజానికి భారత దేశంలో నాలుగు ఇమాములను విధిగా 'తఖ్‌లీద్' పాటించనివారిని 'వహాబీలు' అని పేర్కొనేవారు.**

తరువాత అదే పదాన్ని ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) నిజమైన సాంప్రదాయాలకు అనుగుణంగా అనుసరించేవారిని, సమాధుల వద్ద సజ్దాలు, ప్రదక్షణలు చేయకూడదని వారించేవారిని మరియు బిద్అత్ కార్యాలను, సమాజంలో విస్తారణ చెందిన అధర్మ ఆచారాలను తప్పుగా భావించేవారిని **''వహాబీలు''** గా పేర్కొంటున్నారు. అంతే కాకుండా ఎవరైతే

https://teluguislam.net



**భారత దేశంలో ''వడ్డీ''ని** నిషేధిస్తారో వారిని కూడా **''వహాబీలు''**గా పేర్కొంటున్నారు. అలా ఆ పదాన్ని మనకు విరుద్ధంగా ఒక **''బూతు''** పదంలా **''వహాబీలు''** అని అంటున్నారు.

కనుక భారతదేశంలో **ఎవరైనా ఒక వ్యక్తిని ''వహాబీ'' అని అంటే! అతను మార్గం తప్పిన వ్యక్తి అని అర్థం కాదు. కాని అతను ''సున్నీ హనఫీ'' మరియు సున్నతులకు అనుగుణంగా అనుసరించేవాడిగా, 'బిద్‌అత్'లకు దూరంగా ఉండేవాడిగా మరియు భయభక్తితో జీవించేవాడిగా భావించాలి.**

(అల్ ముహన్నద్ అలల్ ముఫన్నద్: 1-2వ ప్రశ్నలకు జవాబు)

ప్రస్తుత కాలంలో కూడా ఎవరైనా షిర్క్ మరియు బిద్‌అత్ కార్యాలకు వ్యతిరేకంగా ప్రసంగాలు చేసినా, లేక పుస్తకాలు రచించినా, వారిని **''వహాబీలు''** గా పేర్కొంటున్నారు. ఇంకా ఎవరైనా దర్గాలపై 'సజ్దాలు' చేయడం, ఫాతిహాలు చేయడం, కష్టాలలో ఔలియాలను మొరపెట్టు కోవడం వంటి ఆచారాలను 'షిర్క్' మరియు 'బిద్‌అత్' అని వాదిస్తే వారిని కూడా **''వహాబీలు''** అని అంటారు.